క్లుప్తంగా

నేడు కేశంపేటలో విద్యుత్ మరమ్మతులు

కేశంపేట: కేశంపేటలో రూ.25లక్షల వ్యయంతో విద్యుత్ మరమ్మతులను సోమవారం ప్రారంభించనున్నట్టు మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో గత 50 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ లైన్లతో తరచూ అంతరాయం ఏర్పడుతోందని, ఇదే విషయమై గ్రామస్తులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి సమస్యను వివరించినట్టు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే గ్రామంలో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను తొలగించి, నూతన స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు పాడుబడిన విద్యుత్ వైర్లను మార్చేందుకు, అదేవిధంగా గ్రామం విస్తరించడంతో అక్కడి వరకు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయించినట్టు వెల్లడించారు. ఈ పనులను ఈ నెల 28వ తేదీ సోమవారం ప్రారంభిస్తున్నట్టు స్పష్టం చేశారు. ఏళ్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

బీజేపీ పట్టణ కమిటీ ఎన్నిక



నియామకపత్రం అందుకుంటున్న హరిభూషణ్‌పటేల్

షాద్‌నగర్: బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్ నాయకత్వంలో పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్‌పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం పూర్తిస్థాయి పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. గతంలోనే పట్టణ అధ్యక్షుడిగా హరిభూషణ్‌పటేల్ ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా రమేశ్, రామకృష్ణ, అనిల్‌గౌడ్, అనిత, ప్రధాన కార్యదర్శులుగా నర్సింలు, విజయ్‌కుమార్, సెక్రటరీలుగా సుధామాధురి, నీరజరెడ్డి, మనోహర్, రాజేశ్, ట్రెజరర్‌గా ప్రవీణ్‌తో పాటుగా 32 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హరిభూషణ్‌పటేల్ మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పనిచేసే నాయకులకు గుర్తింపు ఉంటుందన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సమష్టిగా పనిచేస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుస్తుందన్నారు. ప్రధాని మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతీ గడపకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు చేతుల మీదుగా హరిభూషణ్‌పటేల్ నియామకపత్రం అందుకున్నారు.

మరకత శివాలయంలో విశ్రాంత ఎస్పీ పూజలు



సత్యనారాయణను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

శంకర్‌పల్లి: మండల పరిధిలోని చెందిప్పలో వెలసిన 11వ శతాబ్దపు మరకత శివాలయాన్ని విశ్రాంత ఎస్పీ సుంకర సత్యనారాయణ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మరకత శివాలయాన్ని గతంలో ఎన్నోసార్లు దర్శించుకున్నానని, అవకాశం ఉన్న ప్రతీ సారి వస్తున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలనీ ముఖద్వారం ప్రారంభం



ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రంగారెడ్డి, నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట పురపాలక సంఘం పరిధిలోని 4వ వార్డులో గల ఆపిల్ అవెన్యూ కాలనీ, వెంకటేశ్వర కాలనీలకు సంబంధించిన ముఖద్వారాన్ని ఆదివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి, కాలనీల అధ్యక్షులు డి.నారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, నాయకులు వడ్డేపల్లి విజయేందర్‌రెడ్డి, జక్క సంజీవరెడ్డి, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కాశన్నకుంటకు మోక్షం!

- మరమ్మతులకు రూ.48లక్షలు మంజూరు
- ముమ్మరంగా కొనసాగుతున్న పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న మత్స్యకారులు, రైతులు

కొత్తూరు: పూడిక, కంపచెట్లతో నిండిపోయి.. ఏళ్లుగా కట్ట, అలుగుకు మరమ్మతులు లేక పట్టణ శివారులోని కాశన్నకుంట చెరువు ఉనికిని కోల్పోయే స్థితికి చేరుకుంది. కొన్నేళ్ల నుంచి చెరువు కట్టకు కనీస మరమ్మతులు లేకపోవడంతో చాలా చోట్ల నీరు లీకవుతోంది. దానికి తోడు చెరువు నిండుకున్న తర్వాత నీరు బయటకు వెళ్లేందుకు నిర్మించిన అలుగుసైతం ధ్వంసమైంది. దీంతో చెరువు కట్టతెగి అలుగు కూలిపోయి చెరువు నీరు పూర్తిగా బయటకు వెళ్లే పరిస్థితుల్లో మరమ్మతులకు మోక్షం లభించింది. చెరువు మరమ్మతు పనులు ప్రారంభం కావడంతో స్థానికులు, మత్స్యకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కట్టపై చెట్లు తొలగింపు

కాశన్నకుంట చెరువు దుస్థితిపై స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేతో పాటు సంబంధిత శాఖ అధికారులకు విన్నవించారు. దీంతో ఇటీవల చెరువు కట్టకు మరమ్మతులు, అలుగు నిర్మాణం కోసం ఇరిగేషన్‌శాఖ వెంటనే రూ.48 లక్షలు మంజూరు



అలుగు ధ్వంసం కావడంతో లీకవుతున్న నీరు

చేసింది. తక్షణమే పనులను ప్రారంభించినప్పటికీ.. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. ఇప్పటికే పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ చెరువు కట్టపై పెరిగిన చెట్లను తొలగించే పనులు చేస్తున్నారు.

పూడికతీత వేసవిలోనే..

కొన్నేళ్లుగా చెరువుకు మరమ్మతులు చేపట్టకపోవడంతో మట్టి, కంపచెట్లతో నిండుకుంది. దానికి తోడు పట్టణంలోని మురుగు నీరు చెరువులోకి చేరుతోంది. దీంతో చెరువులోని నీరు రంగుమారడంతో పాటు దుర్వాసన వస్తున్నాయి. మురుగు నీరు, పరిశ్రమల వ్యర్థాల కారణంగా మత్స్యకారులకు చెరువులో చేపలు పెంచడం కూడా కష్టమవుతోంది. వచ్చే వేసవిలో చెరువులో నీటినిల్వలు తగ్గిన తర్వాత పూడిక, కంప చెట్లను తొలిగించే పనులు చేపట్టాలని స్థానికులు, మత్స్యకారులు కోరుతున్నారు.



ప్రారంభమైన కట్ట మరమ్మతు పనులు

వర్షంతో పనులు ఆలస్యం



కాశన్నకుంట చెరువు కట్ట, అలుగు మరమ్మతుల కోసం ఇరిగేషన్‌శాఖ రూ.48 లక్షలు మంజూరు చేసింది. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇప్పటికే పనులు ప్రారంభించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో నెమ్మదిగా సాగుతున్నాయి.

– రవీందర్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ, కొత్తూరు

పెన్షన్‌దారుల సభను జయప్రదం చేయండి

చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లను వెంటనే పెంచి అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జి రాగళ్ల ఉపేందర్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు యాదగిరి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఊరేళ్లలో ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు, వితంతవులకు చేయూత పెన్షన్లను రూ.4వేలకు, దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచుతామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్ ఎందుకు పెంచటం లేదని ప్రశ్నించారు. దాదాపు ఆరేళ్లుగా కొత్త పింఛన్ల ప్రక్రియ ప్రారంభం కాలేదన్నారు. అన్ని అర్హతులు ఉండి కూడా పింఛన్లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. పెన్షన్‌దారుల సమస్యలను ప్రభుత్వానికి గుర్తుచేసేందుకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఆగస్టు 13లోపు పింఛన్లు పెంచకపోతే హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్‌దారుల గర్జనతో పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఇందులో భాగంగా ఆగస్టు 2న చేవెళ్లలో పెన్షన్‌దారుల మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ రానున్నారని, పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు బాబు, నర్సింహ, శంకర్‌రావు, ప్రవీన్‌కుమార్, నాని భనుప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

సత్యసాయి మార్గాలు ఆదర్శనీయం



మొక్క నాటుతున్న సేవాసమితి సభ్యులు

సత్యసాయి సేవా సమితి రాష్ట్ర మహిళా యూత్ కో–ఆర్డినేటర్ నాగజ్యోతి

చేవెళ్ల: సమాజానికి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా చూపించిన మార్గాలు ఆదర్శనీయమని సేవాసమితి రాష్ట్ర మహిళా యూత్ కో–ఆర్డినేటర్ నాగజ్యోతి, జిల్లా యూత్ కో–ఆర్డినేటర్ శైలేష్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఉదయం సత్యసాయి సేవాసమితి చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో సత్యసాయిబాబా శతజయంతి వేడుకల్లో భాగంగా ఆదివారం ప్రేమతరు పేరుతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉదయం నగర సంకీర్తన, స్వామి సహస్ర నామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో చేవెళ్ల కన్వీనర్ రామగౌడ్, ఫౌండర్ గోపాలచారి, సేవాదల్ సభ్యులు వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, దివాకర్‌రెడ్డి, విజయ్‌కుమార్, శివశంకర్, మాధవరెడ్డి, భాస్కర్, ప్రభాకర్, విఠల్, మహిళా సేవదాల్ సభ్యులు ప్రభావితి, స్వరూప, సుమలత, సాయి అభిజ్ఞ, శశిరేఖ, స్వప్న. తదితరులు ఉన్నారు.

అధ్వాన దారులతో అవస్థలు

- వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు
- వాహనదారులకు తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు

కొందుర్గు: నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు రోడ్లన్నీ ఛిద్రం కావడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో గుంతలయమంగా ఉన్న రోడ్లు ఇప్పుడు వర్షాలకు మరింత అధ్వానంగా మారాయి. కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లోని చాలా గ్రామాల రోడ్లది ఇదే పరిస్థితి. షాద్‌నగర్–పరిగి ఆర్‌అండ్‌బీ రహదారి కొందుర్గు మండల కేంద్రంలో గుంతలమయంగా మారడంతో ఈ రోడ్డుపై వెళ్లాలంటేనే జంకుతున్నారు. ప్రతిరోజు నరకయాతన పడుతున్నారు. అదేవిధంగా రామచంద్రాపూర్ నుంచి రేగడిచిల్కమర్రి, కొందుర్గు ఉంచి ఉమ్మెంత్యాల రోడ్డు అడుగడుగునా గుంతలు పడడంతో వాహనాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందుర్గు మండల కేంద్రం నుంచి తూంపల్లి మీదుగా జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రానికి వెళ్లేదారి మరీ అధ్వానంగా మారింది. ఈ రోడ్డు రీబీటీ చేయడానికి రోడ్డుకిరువైపులా తవ్వి రెండేళ్ల



కొందుర్గు మండల కేంద్రంలో గుంతలమయంగా మారిన రోడ్డు



కొందుర్గు–జిల్లేడ్ చౌదరిగూడ మార్గం దుస్థితి

కావొస్తోంది. కానీ ఇంతవరకు రోడ్డు పనులు చేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి



బురదమయంగా రామచంద్రాపూర్–రేగడిచిల్కమర్రి రోడ్డు

ఆయా రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న బాబయ్య

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య

షాద్‌నగర్‌రూరల్: కూతురును బస్టాండ్‌లో విడిచి పెట్టేందుకు వెళ్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి చెందడం బాధాకరమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని బీజేపీ లీగల్ సెల్ సభ్యుడు శ్యాంసుందర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శంషాబాద్‌లో బీటెక్ చదువుతున్న మైత్రిని బస్టాండ్‌లో వదిలిపెట్టేందుకు తండ్రి మశ్చందర్ తన బైక్‌పై ముఖ్య కూడలి నుంచి వెళ్తున్న క్రమంలో వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో తండ్రి, కూతురు అక్కడికక్కడే మరణించారన్నారు. రాష్ట్ర రాజధానికి షాద్‌నగర్ కూతవేటు దూరంలో ఉండటం, పరిశ్రమలు ఏర్పడటంతో నిత్యం వాహనాల రద్దీతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. ముఖ్యకూడలి ఇరుకుగా ఉండటంతోనే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎంతోమంది మృత్యువాత పడుతున్నారన్నారు. ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారులు స్పందించి ముఖ్య కూడలీని వెడల్పు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని సందర్భాలలో సిగ్నల్స్ పడినా ట్రాఫిక్ పోలీసులు లేకపోవడంతో వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్లడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యకూడలీలో తప్పనిసరిగా ట్రాఫిక్ పోలీసులు ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బైపాస్ రహదారిపై ఉన్న కేశంపేట, దూసకల్ ముఖ్య కూడళ్లలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఆయా ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు నిర్మించి ప్రమాదాలను నివారించాలని కోరారు. ప్రమాదాలను నివారించేందుకు అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోని యెడల ప్రజల పక్షాన పెద్దఎత్తున ధర్నా చేపట్టేందుకు బీజేపీ నేతలు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్‌పటేల్, నాయకులు మల్చలం మురళీ, వంశీకృష్ణ, శేరి విష్ణువర్ధన్‌రెడ్డి, కాసోజు శివ, నర్సింలు, సురేష్ పాల్గొన్నారు.

మన్‌కీబాత్ వీక్షించిన నేతలు



ప్రధాని మోదీ ప్రసంగాన్ని వీక్షిస్తున్న నాయకులు

షాద్‌నగర్: ప్రధాని మోదీ ప్రసంగించిన మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ఆదివారం పట్టణ నాయకులు వీక్షించారు. పట్టణంలోని 250వ బూత్‌లోని శ్రీనగర్‌కాలనీలో గల న్యాయవాది శ్యాంసుందర్ నివాసంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ప్రధాని సందేశాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లే విధంగా నాయకులు స్ఫూర్తిదాయకంగా ముందుకు సాగాలని పలువురు సూచించారు. ప్రధాని ప్రసంగం నాయకులు, కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య, పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్‌పటేల్, నాయకులు మల్చలం మురళీ, వంశీకృష్ణ, శేరి విష్ణువర్ధన్‌రెడ్డి, కాసోజు శివ, నర్సింలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రేషన్‌కార్డుల పంపిణీ

శంకర్‌పల్లి: పట్టణంలోని మణి గార్డెన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నట్లు ఆదివారం తహసీల్దార్ సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి పాల్గొంటారని స్పష్టం చేశారు. లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ శ్రీరామ్‌వెంకటేశ్, సిబ్బంది

మొయినాబాద్‌రూరల్: ఇంజనీరింగ్ పట్టాలు పొందిన విద్యార్థులు ఉద్యోగాలతో పాటు సమాజ సేవలో పాలుపంచుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్‌వెంకటేశ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని హిమాయత్‌నగర్ సమీపంలో గల విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల 23వ గ్రాడ్యుయేషన్ డేను కళాశాల చైర్మన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీరామ్‌వెంకటేశ్ పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉన్నత విద్య పూర్తి చేసిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డాక్టర్ పద్మజ, సీనియర్ అకాడమిక్ అధికారి జి.శ్రీలత, సీనియర్ అడ్మినిస్ట్రేషన్ అధికారి వెంకటాచలం, సత్యనారాయణ, హెచ్‌ఓడీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు సర్వం సిద్ధం



ముస్తాబైన సంగమేశ్వర దేవాలయం

- ముస్తాబైన సంగమేశ్వర దేవాలయం
- నేటి నుంచి ఆలయంలో శ్రావణమాస పూజలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు

మొయినాబాద్‌రూరల్: ప్రకృతి అందాలు, పంటపొలాల్లో నిర్మించిన సంగమేశ్వర దేవాలయం భక్తులకు ఆధ్యాత్మికతతో పాటు ఆహ్లాదాన్ని పంచుతోంది. భక్తుల కోరికలు తీరుస్తూ కొంగు బంగారంలా నిలుస్తున్నాడు సంగమేశ్వరుడు. మండలంలోని కనకమామిడి గ్రామ సమీపంలో గల సంగమేశ్వర దేవాలయం గత 400 ఏళ్ల కిందట నిర్మించారని చరిత్ర చెబుతోంది. ఈ ప్రదేశంలో గుట్టలపై నుంచి మూడు వాగులు కొండల మధ్య నుంచి ప్రవహిస్తూ ఏర్పడిన పవిత్ర సంగమంతో శివలింగం దర్శనం ఇవ్వడంతో గత పూర్వీకులు ఇక్కడ ఆలయం నిర్మించారని చరిత్ర కథనం. శ్రావణమాసంలో భక్తులు ప్రతీ సోమవారం స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు విచ్చేస్తారని, భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ఇలా చేరుకోవచ్చు

ఈ సంగమేశ్వర దేవాలయానికి జంట నగరాలతో పాటు వేలాది మంది భక్తులు వచ్చి వెళ్తుంటారు. ఈ ఆలయానికి నగరంలోని హైదరాబాద్ డిపోతో పాటు పరిగి, వికారాబాద్, కర్నాటక, గుల్బర్గ, తాండూర్ తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సులు కనకమామిడి చౌరస్తా మీదుగా వెళ్తాయి. మెహిదీపట్నం నుంచి చేవెళ్ల, కనకమామిడి, చాకలిగూడ, వెంకటాపూర్ బస్సులు ఆలయం సమీపం నుంచి వెళ్తాయి.



కొలువుదీరిన స్వామివారు

పూజా కార్యక్రమాలు

సంగమేశ్వర దేవాలయంలో శ్రావణమాసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. 28వ తేదీ సోమవారం గణపతి హోమం, రుద్రాభిషేకం నిర్వహించి స్వామివారికి మహా మంగళహారతి సమర్పిస్తారు. రెండో సోమవారం ఆగస్టు 4వ తేదీన స్వామివారికి సహస్ర కలశాభిషేకం, మూడో సోమవారం 11వ తేదీన పుష్పార్చన పూలతో అలంకరిస్తారు. ఆగస్టు 18న నాలుగో సోమవారం అమ్మవారికి శ్రీచక్ర, కుంకుమార్చన మహిళలతో పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. శ్రావణమాసం శనివారం 23న ముగియడంతో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి మహా మంగళహారతి, భజన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ఆలయ పండితులు తెలిపారు. విచ్చేసే భక్తులందరికీ ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాదం అందిస్తామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ఆమనగల్లు: తలకొండపల్లి మండలం ఖానాపూర్ సమీపంలోని జామియ ఇస్లామియా దారుల్ ఉలుం కైసల్ మదర్సా పాఠశాల విద్యార్థులకు ఆదివారం పట్టణానికి చెందిన మైనార్టీ నాయకుడు సయ్యద్ ఖలీల్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్సా ప్రిన్సిపాల్ మౌలానా అబ్దుల్ కరీం షా ఖాద్రి, నాయకులు మహబూబ్, ఫారుక్, రఫీ, హనీఫ్, నిజాముద్దీన్, బాబా, అబ్బు, ఖలీం, అప్సర్, అజీం, హఫీజ్, అఫ్రోజ్, హైమద్, ముస్తఫా, ఇర్ఫాన్, షోయబ్, సొహాయిల్, మేరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మదర్సా విద్యార్థులతో మైనార్టీ నాయకులు

ఉచిత కంటి వైద్య శిబిరం

మంచాల: గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం వినియోగించుకోవాలని వీర శైవ లింగాయత్ లింగబలిజ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.కె.భిక్షపతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ సహకారంతో వీర శైవ లింగయాత్ లింగబలిజ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా మహాత్మా బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా శిబిరంలో 70 మందికి వైద్య పరీక్షలు చేశారు. వారిలో 22 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. మరో 14 మందికి కంటి ఆపరేషన్లు చేయాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో సంఘం నాయకులు